

## నెరవేరనున్న స్వంతింటి కల

- ఇందిరమ్మ నూతన గృహప్రవేశ ప్రారంభోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు మిగతా 6లో..




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

మంగళవారం । 05 । మే । 2026




పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండాలి



- రాష్ట్ర మంత్రులు హైదరాబాద్ నుండి నిర్వహించిన విసిలో మహబూబ్ నగర్ కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:**
ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొనగా, మహబూబ్ నగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు మొత్తం 21.34 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం చేరగా ఇప్పటి వరకు 13.32 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసినట్లు తెలిపారు. వరి ధాన్యం తక్షణమే కొనుగోలు చేయాలని, హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్ధవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు వాతావరణ హెచ్చరికలను నిరంతరం అందించాలని, జిల్లా స్థాయిలో తగినంత టార్పాలిన్ లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని ధాన్యం కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు వేసవి ఎండల దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోళ్లు చేయాలని సూచించారు. మెరుపు, వానల సమయంలో రైతులు కరెంట్ స్తంభాలు, పెద్ద చెట్లకు దూరంగా ఉండాలని మిగతా 2లో..



### యువతకు ఉపాధి దిశగా

## మెగా జాబ్ మేళా

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

80 కంపెనీల ద్వారా 3200 పైగా ఉద్యోగ అవకాశాలు

ఎంపికైన అభ్యర్థులకు మే 23న నియామక పత్రాలు

ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో జిల్లా కలెక్టర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం మిగతా 2లో..

### మీరే నా అండ

## మీరే నా బలం

నేను నాయకున్ని కాదు మీ సేవకున్ని

రైతులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా

బిఆరెస్ పార్టీ అనేది గతం భవిష్యత్తు లేని పార్టీ

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

కొత్తకోటలో ఘనంగా జన్మదిన వేడుకలు

**వనపర్తి, అక్షిత ప్రతినిధి:**
మీరే నా అండ మీరే నా బలం, నేను నాయకున్ని కాదు మీ సేవకుని అని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కొత్తకోటలోనీ ఏటీఆర్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన అయన జన్మదిన వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మిగతా 2లో..





## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్:**
పాలనలో వేగం, పారదర్శకత, బాధ్యతను పెంపొందించడంతో పాటు, వివిధ పథకాల లబ్ధిని లబ్ధిదారులు పొందడంలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రజల సమస్యల సత్వరమే పరిష్కరించే విషయమై రాష్ట్రప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. అలాంటి ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులన్నింటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. మిగతా 2లో..

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని డివిజన్ స్థాయి వరకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సోమవారం జిల్లాలోని నల్గొండ, దేవరకొండ, చండూరు, మిర్యాలగూడ డివిజన్లలో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వెంటనే పరిష్కరించాలని, ఒకవేళ ఆలస్యం అవుతే 30 రోజుల్లో తప్పనిసరిగా పరిష్కారం చూపాలని, పరిష్కరించిన ఫిర్యాదుల విషయాన్ని ఫిర్యాదుదారులకు తెలియజేయాలని, అన్ని ఫిర్యాదులను ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ ఫిర్యాదులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఏదైనా పరిష్కారం కానీ,సాధ్యం కానీ ఫిర్యాదు ఉంటే ఫిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత సంబంధిత శాఖ అధికారి పై ఉందని అన్నారు .ఒకవేళ వారి పరిధిలో పరిష్కారం కానివి జిల్లా స్థాయికి పంపించాలని చెప్పారు. ప్రజలు వారి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో కూడా ఫిర్యాదులను సమర్పించవచ్చని,వ్యయ ప్రయాసల కోర్చి జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజావాణి ఫిర్యాదులపై తీసుకున్న చర్యల నివేదికను ఎప్పటికప్పుడు కలెక్టర్ కార్యాలయానికి పంపించాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు.

సోమవారం నాటి ఫిర్యాదులలో వ్యక్తిగత అంశాలతో పాటు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ,పింఛను తదితరు అంశాలపై ఫిర్యాదులను సమర్పించారు.

కాగా ఈ సోమవారం జిల్లా ప్రజావాణి కి రెవెన్యూ శాఖకు సంబంధించి (52) ఇతర శాఖలకు సంబంధించి (58) ఫిర్యాదులు వచ్చాయి.

అంతేకాక ఈ సోమవారం రెవెన్యూ డివిజనల్ అధికారుల కార్యాలయాలలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఈ క్రింది విధంగా ఫిర్యాదులు వచ్చాయి.

నల్గొండ డివిజన్ కు సంబంధించి మొదటి రోజు (15) ఫిర్యాదులు రాగా, రెవిన్యూ డిపార్ట్మెంట్కి సంబంధించి 13, పంచాయతీరాజ్ కి సంబంధించి- 2 ఫిర్యాదులు వచ్చినట్లు నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి తెలిపారు.

మిర్యాలగూడ డివిజన్కు సంబంధించి ( 22) ఫిర్యాదులు రాగా, రెవెన్యూ కు-9, బీసీ సంక్షేమ శాఖ కు -1,గృహ నిర్మాణ -1,మున్సిపల్- 1 సర్వే ల్యాండ్ రికార్డ్స్ -1,పోలీసు-1, ఎంపీడీవో -1 ఫిర్యాదులు వచ్చినట్లు మిర్యాలగూడ ఇన్చార్జి సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

చండూరు రెవెన్యూ డివిజన్ కు సంబంధించి (4) ఫిర్యాదులు రాగా, వ్యవసాయ శాఖకు-1, గృహ నిర్మాణ శాఖకు-1, రెవెన్యూ శాఖకు-2 ఫిర్యాదులు వచ్చాయని చండూరు ఆర్డీవో శ్రీదేవి తెలిపారు.

అత్యధికంగా దేవరకొండ డివిజన్ లో ( 25) ఫిర్యాదులు స్వీకరించినట్లు దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి తెలిపారు. ఇందులో రెవెన్యూ కు సంబంధించి- 17, పంచాయతీరాజ్ కు -5 ,ఎలక్ట్రిసిటీ - 1,హౌసింగ్ -1,ట్రైబల్ వెల్ఫేర్ కు సంబంధించి-1 ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన వెల్లడించారు.

జిల్లా స్థాయి ప్రజావాణి కి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్ డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

విసి అనంతరం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా వ్యవసాయ, డిఆర్ డిఏ, జిల్లా పౌర సరఫరాల, జిల్లా కోఆపరేటివ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం నిర్దీత తేమ శాతం రాగానే తూకం వేసి కొనుగోలు చేసి ట్యాగ్ చేసిన మిల్లుకు పంపించాలని అన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా షేడ్, త్రాగు నీరు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని, రైతులు తెచ్చిన ధాన్యం వర్షాలవల్ల చెడిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు అనంతరం ట్రాక్ షీట్ జెనరేట్ చేసి మిల్లు లో త్వరగా దిగుమతి చేసుకునేలా పౌర సరఫరాల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేసి కొనుగోలు చేసిన ధాన్యం చెల్లింపులు వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జెవిల్ బి హరిప్రియ, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డిఎంరవి నాయక్, డిఆర్ డిఓ నర్సింహులు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, డి.సి.ఓ కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాదికి అన్యాయమంటూ గగ్గోలు పెట్టిన వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారు

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** ఉత్తరాది, దక్షిణాది అని పదపదే మాట్లాడుతూ దేశాన్ని విభజించాలని కుట్రలు చేసిన వాళ్లకు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు తగిన గుణపాఠం చెప్పాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు.



నగరంలో నిన్న జరిగిన దోపిడి ఘటన గాయపడిన బాధితులను కేంద్ర మంత్రి పరామర్శించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాటాడుతూ ముఖ్యంగా దక్షిణాదికి అన్యాయం జరుగుతోందంటూ గగ్గోలు పెట్టిన తమిళనాడు సీఎం స్టాలిన్, తోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ది చెప్పారన్నారు. బీజేపీ కార్యకర్తల పోరాటాలు, త్యాగాలవల్లే బెంగాల్ లో అధికారం దక్కిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఇకపై కాంగ్రెస్ పార్టీ ఏ రాష్ట్రంలోనూ అధికారంలోకి వచ్చే పరిస్థితులు లేవని, కాంగ్రెస్ ముక్త్ భారత్ కల నెరవేరబోతోందన్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ దేశాన్ని విభజించాలని కుట్రలు చేసిన వాళ్లకు 5 రాష్ట్రాల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్నారు. ముఖ్యంగా స్టాలిన్ కు తమిళనాడు ప్రజలు ఓటుతో బుద్ది చెప్పారు. ఇగ మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐరన్ లెగ్. ఎక్కడ ఎన్నికల ప్రచారానికి వెళ్లినా ఆ రాష్ట్రం ఓడిపోతుందని, గతంలో హర్యానా, బీహార్, ఢిల్లీ రాష్ట్రాల్లో ప్రచారం చేస్తే ఆ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోగా, ఇప్పుడు తమిళనాడు, బెంగాల్ లో ప్రచారం చేస్తే అక్కడా కాంగ్రెస్ ఓడిపోయిందన్నారు. రేవంత్ రెడ్డికి ఎప్పుడెప్పుడు రాహుల్ గాంధీ స్థానాన్ని ఆక్రమించాలా అని ఎదురు చూస్తున్నారు. రాహుల్ గాంధీకి తెలివి లేదని, తనకే ఎక్కువ ఉందనే భావనలో ఉన్నారన్నారు. దేశంలో కాంగ్రెస్ ఇకపై ఎక్కడా అధికారంలోకి వచ్చే అవకాశమే లేదు. కాంగ్రెస్ ముక్త్ భారత్ లక్ష్యాన్ని త్వరలోనే చేరుకుంటాం. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం ఖాయనన్నారు బెంగాల్లో బీజేపీ కార్యకర్తలు ఎంతో మంది బలిదానమయ్యారు. మమత బెనర్జీ ప్రభుత్వ దాడులను తట్టుకుని పోరాడి విజయం సాధించారన్నారు. బెంగాల్ లో అధికారంలోకి వస్తే కేంద్రంలో ఓడిపోతుందనే ప్రచారం కూడా సరికాదు. దేశంలో మోదీని తప్ప ప్రత్యామ్నయ నాయకుడు ఎవరూ లేరని ప్రజలకు తెలుసన్నారు. బెంగాల్ లో సర్ పేరుతో ఓట్లు తొలగించడంవల్లే బీజేపీ గెలిచిందని ప్రచారం చేయడం సరైంది కాదని, బంగ్లాదేశ్ నుండి అక్రమంగా బెంగాల్ లో చొరబడి ఓటర్ గా నమోదై ఓట్లేస్తే చూస్తూ ఊరుకోవాలా? అక్రమ చొరబాటు దారుల చెంప చెళ్లుమన్పించేలా బెంగాల్ ప్రజలు తీర్పునిచ్చారన్నారు. కేంద్ర మంత్రి వెంట మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తదితరులు ఉన్నారు.

# మీరే నా అండ మీరే నా బలం

(మొదటి పేజీ తరువాయి)

ముందుగా కొత్తకోట మున్సిపాలిటీలో అంబ భవాని ఆలయంలో కుటుంబ సమేతంగా పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడ నుండి ఊరేగింపుగా ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. అక్కడ గజ మాలతో కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేసిన యువకులను అభినందించారు. అలాగే ఉచితంగా వైద్య శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం శాలువాలతో ఎమ్మెల్యే కు సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. నాకు ఈ రోజు అవకాశం కల్పించి ఈ స్థానాన్ని ఇచ్చిన కార్యకర్తలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చిన అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. బిఆరెస్ పార్టీ అనేది గతం భవిష్యత్తు లేని పార్టీ అని అన్నారు. నేను గెలిచినా రెండేళ్ల మూడు నెలల్లో కోట్ల రూపాయల అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. నియోజకవర్గంలో



అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు తీసుకొచ్చానని చెప్పారు. కొత్తకోటలో గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు గాలికి వదిలేశారని గుర్తు చేస్తూ అదే స్థలంలో మున్సిపల్ కార్యాలయం నిర్మించేందుకు అనుమతులను తీసుకురావడం జరిగిందని తెలిపారు. కొత్తకోటలో అత్యాధునికంగా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేట్టు నిర్మాణ పనులు చేపడుతమని తెలిపారు. అదేవిదంగా 30 పడకల హాస్పిటల్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల భవనం, ఇండోర్ స్టేడియం, తీసుకురావడం జరిగిందని చెప్పారు. నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ, వైస్ చైర్మన్ పల్లవి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీచుపల్లి యాదవ్, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, కౌన్సిలర్లు బోయోజ్, చంద్రకాంత్, సుభాష్, సలీం, సుధారెడ్డి, నాయకులు మాజీ జడ్పీటీసీ బాబు, మిషేక్, రజక వెంకటేష్, వెంకటశ్వర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, చుక్క మహేష్, బాలరాజు యాదవ్, బాదం వెంకటేశ్వర్లు, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి దిశగా మెగా జాబ్ మేళా

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన మెగా జాబ్ మేళాలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఐటీ ఫార్మసీ బ్యాంకింగ్ మాన్యుఫ్యాక్చరింగ్ మార్కెటింగ్ తదితర రంగాలకు చెందిన 80 కంపెనీలు పాల్గొని సుమారు 3200 పైగా ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు మే 23న నియామక పత్రాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువత ప్రైవేట్ ఉద్యోగాలను నిర్లక్ష్యం చేయకూడదని స్పష్టం చేశారు. మన లక్ష్యాలపై దృష్టి ఉంచుకుంటూనే ప్రస్తుతం లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎక్కువ కాలం నిరుద్యోగిగా ఉండకుండా ప్రారంభంలో వేతనం తక్కువగా ఉన్నప్పటికీ ఉద్యోగాన్ని స్వీకరించి అనుభవాన్ని సంపాదించు కోవాలని తెలిపారు. ప్రైవేట్ రంగంలో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచు కుంటూ ఉండాలని సూచించారు. తనకు తెలిసిన ఒక వ్యక్తి 12 వేల వేతనంతో ఉద్యోగాన్ని ప్రారంభించి 8 సంవత్సరాల్లో లక్షల్లో సంపాదిస్తున్నారని ఉదాహరణగా పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ మాట్లాడుతూ మనకు ఇతర లక్ష్యాలు ఉన్నప్పటికీ ఇలాంటి అవకాశాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఉద్యోగం ప్రారంభిస్తే ఆత్మవిశ్వాసం పెరిగి భవిష్యత్ లక్ష్యాలను సాధించేందుకు దోహదపడుతుందని అలాగే విలువైన అనుభవం కూడా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ డీట్ జిల్లా అధికారులు డివైఎస్ఓ సునీల్ రెడ్డి ఈడిఎం దుర్గాప్రసాద్, డిఫెన్స్ అకాడమీ ప్రతినిధులు కంపెనీ ప్రతినిధులు నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లింగాల ఎస్సై చంద్రకాంత్‌ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండలం పోలీస్ స్టేషన్ లో ఇటీవల నూతన ఎస్సై చంద్ర కాంత్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం అంబటి పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ సాగర్ మర్యాద పూర్వకంగా ఎస్సై చంద్రకాంత్‌కి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.



## నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ ప్రత్యేక చొరవ..

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ,ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలో 17వ వార్డులో నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు సిసి రోడ్ల సమస్యలను మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ స్వయంగా పరిశీ లించారు.స్థానిక కౌన్సిలర్ రాజేశ్వరి మున్సిపల్ ఏ ఈ మరియు వార్డు ప్రజలతో కలిసి సమస్యలను తెలు సుకొని త్వరితగతిన పరి ష్కారం కోసం అధికారు లకు తగిన ఆదేశాలు ఇచ్చారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించ డమే లక్ష్యంగా ప్రతి వార్డులో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ తెలిపారు.



## భైంసాలో డివిజనల్ స్థాయి ప్రజావాణి విజయవంతం

### 10 ఫిర్యాదుల స్వీకరణ.. 30 రోజుల్లో పరిష్కారానికి అధికారులకు సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ ఆదేశాలు

**నిర్మల్, అక్షిత బ్యూరో:** ప్రజల సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించాలనే లక్ష్యంతో భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన డివిజనల్ స్థాయి ప్రజావాణి ఫిర్యాదు పరిష్కార కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా సబ్ కలెక్టర్ ఎస్‌డీఎం భైంసా అజ్మీర సంకేత్ కుమార్ అధ్యక్షత వహించగా, వివిధ శాఖలకు చెందిన డివిజనల్ స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా భూ సమస్యలు, ఇండ్ల మంజూరు, పెన్షన్లు, తాగునీరు, విద్యుత్ సరఫరా, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలు పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు సమర్పించారు. మొత్తం 10 ఫిర్యాదులు స్వీకరించగా, అన్ని వినతిపత్రాలను 100 శాతం నమోదు చేసి యూనిక్



ఐడీలు కేటాయించారు. అనంతరం అదే రోజు ప్రజావాణి పోర్టల్‌లో అప్లోడ్ చేసి సంబంధిత శాఖలకు చర్యల కోసం పంపించారు. ఫిర్యాదు లపై తక్షణ ఫీల్డ్ ఎంక్వైరీ నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ అన్ని కేసులను 30 రోజులలోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. గడువు దాటిన ఫిర్యాదులను ఉన్నతాధికారులకు ఎస్కలేట్ చేస్తామని హెచ్చరించారు.

ప్రజలు తమ దరఖాస్తుల స్థితిని ఆన్‌లైన్ ద్వారా ట్రాక్ చేసుకునే సౌకర్యంతో పాటు వ్యాఖ్యలు, అప్డేట్స్ వీక్షణ, ఏటీఆర్ డౌన్‌లోడ్, ఫీడ్‌బ్యాక్ అందించే అవకాశాలు కూడా కల్పించామని అధికారులు తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను డివిజనల్ స్థాయిలో వారం వారీగా సమీక్షిస్తూ, ప్రభుత్వ నిర్దేశించిన ఎస్‌ఓపీలు, సిటిజన్ చార్టర్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## పీఏంజే జువెలర్స్ ఘటనలో గాయపడ్డ బాధితులను పరామర్శించిన కేంద్ర మంత్రి

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** పీఏంజే జువెలర్స్ ఘటనలో గాయపడ్డ బాధితులను సోమవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ బోయినిపల్లి ప్రవీణ్ రావుతో కలిసి నగరంలోని వెంకటాద్రి, రేనే ఆసుపత్రులకు వెళ్లిన కేంద్ర మంత్రి బాధితులను పరామర్శించారు. వారితో నేరుగా మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను ఆరా తీశారు. వారికి ప్రాణాపాయం ఏమీ లేదని డాక్టర్లు చెప్పారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూ నగరంలో నిన్న జరిగిన జువెలరీ షాపు ఘటనలో గాయపడ్డ బాధితులకు ప్రాణాపాయం లేదని డాక్టర్లు తెలిపారని చెప్పారు. ఇది దారుణమైన, అనుకోని సంఘటన ఇట్లాంటి ఘటనలో గాయపడ్డ వారికి ఆందోళనలో ఉన్న వారిని ఓదార్చడం మానవత్వం ఉన్నవాళ్లు చేసే పని. కానీ బీఆర్‌ఎసోళ్లు నిన్న మాట్లాడిన తీరు సిగ్గు చేటన్నారు. పీఎంజే దోపిడీ ఘటనపై బీఆర్‌ఎస్ నేతల మాటలను చూసి జనం నవ్వుకుంటున్నారన్నారు. దొంగతనం చేసే వాడు పక్కన మంత్రి ఇల్లుందా అని చూస్తారా అదే నిజమైతే వాళ్లు ఎమ్మెల్యే ఇంటి మీదుగానే జువెలరీ షాప్ వద్దకు రావడం జరిగిందన్నారు. ఘటన జరిగిన సమీపంలో జిల్లా కోర్టు కూడా ఉంది అంత మాత్రాన వాళ్లకు అంటగడతామా, ఇదేం పద్దతి,



అడ్డగోలుగా మాట్లాడటం సరికాదన్నారు. ఈ ఘటనపై డీజీపీతో మాట్లాడటం జరిగిందని హైదరాబాద్ నుండి ప్రత్యేక టీమ్స్ రంగం లోని దిగాయని దుండుగలను పట్టుకుంటామని డీజీపీ వెల్లడించినట్లు చెప్పారు. జరిగిన ఘటనను పరిశీలిస్తే భద్రతా వైఫల్యం కన్పిస్తోందన్నారు.ఈ ఘటనకు బాధ్యత వహించి తనను రాజీనామా చేయాలని బీఆర్‌ఎస్ నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంద న్నారు. దేశంలో శాంతి భద్రతల అంశం రాష్ట్ర ప్రభుత్వాల పరిధి లోనిదనే విషయం కూడా తెలియని వాళ్లను ఎమ్మెల్యేగా ఎన్నుకున్న హుజూరాబాద్ ప్రజలు ఆలోచించుకోవాలన్నారు.

## రసాయన శాస్త్రంలో రమేష్ గౌరకు పీహెచ్‌డీ

**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి:**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి రమేష్ గౌర డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'మెథిమజోల్, లెవోడోపా, మిటాపివాట్ సల్ఫేట్, వారెనిక్లిన్ టార్ట్రేట్ అనే క్రియాశీల ఔషధ పదార్థాల వినూత్న సంశ్లేషణ పద్ధతుల అభివృద్ధి'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ రమేష్ చేసిన డాక్టరల్ పరిశోధన, కీలకమైన ఫార్మాస్యూటికల్ సమ్మేళనాల కోసం సమర్థవంతమైన, సురక్షితమైన, ఆర్థికంగా లాభదాయకమైన సంశ్లేషణ మార్గాలను రూపొందించడంపై దృష్టి సారించినట్టు తెలిపారు.



డాక్టర్ రమేష్ నాలుగు ముఖ్యమైన క్రియాశీల ఔషధ పదార్థాల (ఏపీఐల) కోసం నూతన, విస్తరించదగిన ప్రక్రియలను అభివృద్ధి చేసి, తద్వారా దిగుబడి, మలినాల నియంత్రణ, ప్రక్రియ భద్రత, పారిశ్రామిక సాధ్యతను గణనీయంగా మెరుగుపరిచినట్టు వివరించారు. ముఖ్యంగా, ఆయన చేసిన కృషిలో మెథమజోల్ కోసం క్వాలిటీ బై డిజైన్ (క్యూబీడీ) ఆధారిత పటిష్టమైన ప్రక్రియ, లెనోడోపా కోసం సరళీకృత రెండు దశల సంశ్లేషణ, మిటాపివాట్ సల్ఫేట్ కోసం ఆప్టిమైజ్ చేసిన బహుళ దశల మార్గం, అధిక స్వచ్ఛత, నియంత్రణ సమ్మతిని నిర్ధారించే వేరెనిక్లిన్ టార్ట్రేట్ కోసం నైట్రోసమైన్ రహిత మార్గం ఉన్నాయని రుజువు చేశాడన్నారు.అధునాతన విశ్లేషణాత్మక లక్షణాల మద్దతుతో ఆయన చేసిన పరిశోధన, ఔషధ తయారీకి ఆచరణాత్మక, పరిశ్రమకు సంబంధించిన పరిష్కారాలను అందిస్తూ, ప్రాసెస్ కెమిస్ట్రీ రంగంలో విలువైన పురోగతికి దోహదపడుతుందని తెలిపారు.

డాక్టర్ రమేష్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సత్తుపల్లిలో ఘనంగా మాజీ సీఎం జలగం వెంగళరావు జయంతి వేడుకలు

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సర్దార్ జలగం వెంగళరావు 103వ జయంతిని జలగం యువసేన ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జలగం వెంగళరావు పార్క్‌లో గల ఆయన కాంస్య విగ్రహానికి పలువురు నేతలు, వివిధ పార్టీల కార్యకర్తలు, జలగం వెంగళరావు అభిమానులు పూలమాలలు వేసి ఘననివాళు ళులర్పించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ జలగం వెంగళరావు రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆయన వేసిన పునాది శాశ్వతంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకుసింగరేణి,నవభారత్,స్పాంజ్ ఐరన్, ఐటీసీ, హెవీ వాటర్ ప్లాంట్ వంటి కీలక పరిశ్రమలను తీసుకురావడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన





ఘనత ఆయనకే చెందుతుందని తెలిపారు. అలాగే కిన్నెరసాని మూక మామిడి,పెదవాగు వంటిప్రాజెక్టుల ద్వారా పర్యాటకఅభివృద్ధికి దోహదం చేశారని చెప్పారు. జలగం వెంగళరావు సేవలు, ఆయన జీవితం భవిష్యత్ తరాలకుమార్గదర్శకమవుతుందని పేర్కొన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి స్వర్గీయ జలగం వెంగళరావు వేసిన బలమైన పునాదులు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయని తెలిపారు.ఈ మేరకు ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

మంగళవారం । 05 । మే । 2026

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలచే అవగాహన సదస్సు

### ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం నుండి శాస్త్రవేత్త డాక్టర్ కే మమత



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వారోత్సవాలలో భాగంగా మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అని కార్యక్రమాలను లింగాల రైతు వేదికలో సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం పాలెం నుండి శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ నుండి వ్యవసాయ అధికారి అనిల్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి పశు వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, లింగాల గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య. ఉప సర్పంచ్ వీరస్వామి. మరియు లింగాల మండల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం నుండి శాస్త్రవేత్త డాక్టర్ కే మమత వ్యవసాయంలో యూరియా వినియోగాన్ని తగ్గించాల్సిందిగా మరియు సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ఆలోచించవలసిందిగా, పంట మార్పిడి లో భాగంగా అపరాలను, నూనె గింజ పంటలను, ముఖ్యంగా కోతుల బెడద అడవి పందుల బెడద లేని ఆముదం పంటను యాసంగిలో వేయవలసిందిగా సూచించారు. అదేవిధంగా వ్యవసాయానికి అవసరమయ్యే నీటి వనరులను సక్రమంగా వినియోగించవలసిందిగా, నీటి ఆదా చేయవలసిందిగా దాని కొరకై డ్రిప్పు మరియు స్ప్రింక్లర్ పద్ధతుల ద్వారా నీటి యాజమాన్యం చేపట్టవలసిందిగా రైతులను కోరారు. అధిక యూరియా వాడడం వల్ల రైతులకు మరియు సాగుభూమికి జరిగే నష్టాలను వివరించారు. అనంతరం డాక్టర్ జి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్లో అధికంగా డిమాండ్ ఉన్న వరి రకాలను మరియు వ్యవసాయంలో రసాయనాలను వాడేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను పండించాల్సిందిగా రైతులను కోరారు అనంతరం మండల వ్యవసాయ అధికారి అనిల్ మాట్లాడుతూ వ్యవసాయంలో నేల సంరక్షణ భూసార పరీక్ష ఆధారిత ఎరువులు యాజమాన్యం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి రైతులు ఆ దిశగా ఆలోచించవలసిందిగా కోరారు అనంతరం పశు వైద్యాధికారి మాట్లాడుతూ మండలంలో పశుపోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వేసవికాలంలో పాటించవలసిన మెలకువలను రైతులకు వివరించారు అనంతరం రైతు వారోత్సవాల్లో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారి రవి మాట్లాడుతూ భూసార పరీక్షలకు మట్టి నమూనా సేకరణ ఏ విధంగా చేపట్టాలో వీడియో రూపంలో మరియు డెమో రూపంలో చేసి రైతులకు చూపించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు తమకు నా సమస్యలను సందేహాలను శాస్త్రవేత్తలు నాటికి నివృత్తి చేసుకున్నారు. రైతులు శాస్త్రవేత్తలను మరియు వ్యవసాయ శాఖ సిబ్బందిని నాణ్యమైన విత్తనాలను సూచించవలసిందిగా కోరారు.



# రైతుధర్నాలో పాల్గొన్న జీవన్ రెడ్డి

**జగిత్యాల అక్షితబ్యూరో:** చొప్పదండి నియోజక వర్గం పూడూర్ చౌరస్తాలో వద్ద కొనుగోలు ప్రారంభించాలి అని ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు జీవన్ రెడ్డి.. ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలి అని సూచించారు. ఫోర్టు సిటీ ఎక్కడ పోదు.. ముఖ్యమంత్రి వైఖరి మార్చుకోవాలి. ముందు రైతుల సమస్యలపైన దృష్టి సాధించాలి, వడ్లు వెంటనే కొనుగోలు చేయాలి తూకం ప్రారంభించాలి అని అన్నారు.

# ఉచిత యోగ శిక్షణ శిబిరం

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:**

మహబూబ్ నగర్ పట్టణం కేంద్రంలోని న్యూ బస్టాండ్ దగ్గరలో గల ఎల్లమ్మ గుడి ముందు బాల్ భవన్ సెంటర్ నందు భారత్ స్వభిమాన్ ట్రస్ట్, పతాంజలి యోగ సమితి, ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం 5 గంటల 30 నిమిషాల నుండి 7 గంటల వరకు ఉచిత యోగ శిక్షణ శిబిరం గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుంది. యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యము, తోపాటు మానసిక ఒత్తిడిని జయించుట, విద్యార్థులకు క్రమశిక్షణ, ప్రాణాయామాల ద్వారా జ్ఞాపకశక్తి మెరుగుపరచుకొనుట, అనేక దీర్ఘకాలిక వ్యాధులు కూడా యోగా ద్వారా నయం చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఎండాకాలం సెలవులు ఉన్నందున విద్యార్థులు, యువకులు, మహిళలు, పెద్ద వయసు వారు, ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలరని ఆశిస్తూ.



సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: నాగభూషణ్ 9704386464, కే బుగ్గన్న 9397888758, బాలయ్య 9440295392,

# ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ నియోజకవర్గం పెంట్లవెల్లి మండలం కేంద్రంలో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రమును పెంట్లవెల్లి సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ



సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా దళార్లను నమ్మి మోసపోవద్దు అన్నారు. రైతులు పడించిన పంటను ఐకేపీ కేంద్రంలోనే ధాన్యమును అమ్ముకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, వార్డు మెంబెర్స్ గోవు రాజు, ఖలీల్, కొత్తపేట కురుమూర్తి, బత్తిని రాజు, తుపాకుల సురేష్, శేషి నాయుడు, బీజేవైఎం నాయకులు భరత్, ఐకేపీ సీసీ, సిబ్బంది పాలుగొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు లబ్ధి పొందాలి

### కల్వకుర్తి అసిస్టెంట్ కార్మిక అధికారి బి.మహేందర్ రావు

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:**

ఊర్కొండపేట గ్రామపంచాయితీ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు గురించి . కల్వకుర్తి అసిస్టెంట్ కార్మిక అధికారి బి. మహేందర్ రావు పాల్గొని మాట్లాడుతూ ,ప్రతి యొక్క బావన నిర్మాణ కార్మికులు మీ సేవలో 110/- చెల్లించి లేబర్ కార్డ్ పొందాలని సూచించారు మరియూ లేబర్ కార్డ్ పొందుటకు అవసరమైన వి ఆధార్ కార్డ్,బ్యాంక్ పాస్ బుక్ రేషన్ కార్డ్ అవసరం అని చెప్పడం జరిగిందిసహజ మరణము చనిపోయిన వ్యక్తి టి.బి.ఓ.సి.డబ్ల్యు.డబ్ల్యు బోర్డు గుర్తింపు కార్డు,ఆధార్ కార్డు,ఒరిజినల్ మరణ ధృవీకరణ పత్రము,నామిని ఆధార్ కార్డు

నామిని బ్యాంక్ పాస్ పుస్తకము మొదటి పేజి / బ్యాంక్ స్టేట్మెంట్ ఒరిజినల్.

రేషన్ కార్డ్ / కుటుంబ ధృవీకరణ పత్రము అవసరం అని తెలియజేశారు.

### ప్రమాదవశాత్తు మరణము

చనిపోయిన వ్యక్తి టి.బి.ఓ.సి.డబ్ల్యు.డబ్ల్యు బోర్డు గుర్తింపు కార్డు

ఆధార్ కార్డు ఒరిజినల్ మరణ ధృవీకరణ పత్రము పంచనామా పోస్ట్ మార్టం రిపోర్ట్.. నామిని ఆధార్ కార్డు నామిని బ్యాంక్ పాస్ పుస్తకము మొదటి పేజీ/ బ్యాంక్ స్టేట్మెంట్స్ ఒరిజినల్ రేషన్ కార్డ్ / కుటుంబ ధృవీకరణ పత్రము



### అంగవైకల్య సహాయము

ఎ) ప్రమాదవశాత్తు పూర్తి శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి రూ. 5,00,000/- ఆర్థిక సహాయం.

బి) ప్రమాదవశాత్తు పాక్షిక శాశ్వత అంగవైకల్యము కలిగిన వారికి రూ. 4,00,000/- ల వరకు ఆర్థిక సహాయం అందజేయబడును.

టి.బి.ఓ.సి.డబ్ల్యు.డబ్ల్యు బోర్డ్ ఐడి కార్డ్ ఆధార్ కార్డ్ ఎఫ్. ఐ. ఆర్ కాపీ ఎఫ్ ఐ ఆర్

### ప్రత్యేక అంగవైకల్యం ఐడి కార్డ్ (యు.డి.ఐడి )

హాస్పిటల్ పూర్తి రికార్డు (అడ్మిట్ ఉ డిశ్చార్జ్ సమ్మరీ )డాక్టర్ సర్టిఫికెట్ బ్యాంక్ పాస్ బుక్ మొదటి పేజి / ఒరిజినల్ స్టేట్మెంట్ అందజేయాలని సూచించారు. ఈ యొక్క పథకాలకు ప్రతి ఒక్కరు అర్హులని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఇబ్రహీం గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్ మరియు బావన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో రైతుల సమస్యలపై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ధర్నా

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** ఈరోజు రామన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారు రైతుల సమస్యలపై ధర్నా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల మార్కెట్ యార్డుల్లో వరి ధాన్యం నెల రోజులుగా కుప్పలు తిప్ప



లుగా నిల్వ ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయకుండా జాప్యం చేస్తోందని, అలాగే మిల్లర్లు క్వింటాలుకు 5 కేజీల చొప్పున కోత విధిస్తూ రైతులను నష్టపరుస్తున్నారని ఆరోపించారు. వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# జడ్చర్ల మున్సిపల్ భవనంను పరిశీలించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల,అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు చర్లకోళ్ల లక్ష్మారెడ్డి వారి హాయం లో మంజూరు చేసిన జడ్చర్ల మున్సిపల్ భవనం ను పార్టీ మాజీ ఛైర్పర్సన్ కౌన్సిలర్స్ లతో కలిసి పరిశీలించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ వైస్ ఛైర్పర్సన్ పాలాది సారిక రాంమోహన్ కౌన్సిలర్స్ బుక్క మహేష్ దేశవాళీ సతీష్ ,దేవా, నవనీత కొండల్ , జ్యోతి కృష్ణ రెడ్డి , రఘురాం గౌడ్ ,నంద కిషోర్ గౌడ్ , చైతన్య గౌడ్ ,సాజిద్ సుల్తానా ఇష్తకర్ కావాలి శ్రీశైలమ్మ నరసింలు వంగురు హరిత నరసింహులు , ఉమాశంకర్ గౌడ్ , కోట్ల ప్రశాంత్ రెడ్డి లత శశి కిరణ్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు

**జగిత్యాల అక్షితబ్యూరో:** సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన దుబ్బాక పెద్ద నర్సయ్య కిడ్నీ సంబంధిత సమస్యతో బాధ పడుతూ చికిత్స చేసుకునే ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతూ ఉండగా, స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమారి దృష్టికి పెద్ద నర్సయ్య విషయాన్ని తీసుకురాగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే



సీఎం సహాయ నిధి ద్వారా ఒక లక్ష 50 వేల రూపాయల ఎల్ఓసి ని మంజూరు చేపించి, దుబ్బాక పెద్ద నర్సయ్య కుటుంబ సభ్యులకు ఈ రోజు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, తక్షణమే స్పందించి చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే కు పెద్ద నర్సయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు..

ఈ కార్యక్రమంలో ఎయంసి ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి గర్వందుల గంగన్న తదితరులు ఉన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన

**జగిత్యాల అక్షితబ్యూరో:** జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారం కార్యక్రమంలో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

ఈ కార్యక్రమంలో రైతులకు భూసార పరీక్ష విశ్లేషణ పత్రాలు, జాతీయ ప్రకృతి వ్యవసాయ కిట్లు అందజేసి, రైతులతో కలిసి భూసార రక్షణ ప్రతిజ్ఞ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ



కార్యక్రమంలో డిఎవో భాస్కర్, ఎడిఎ తిరుపతి నాయక్, ఎయంసి ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి, సర్పంచ్ కవిత, ప్రొఫెసర్ సుజాత, సైంటిస్ట్ లు రవి, రాజేష్, స్వాతి, ఎఈవో హరీష్, మాజీ సర్పంచులు చెరుకు జాన్ తిరుపతి రెడ్డి గర్వాందుల గంగన్న మాజీ ఆత్మ ఛైర్మెన్ రాజి రెడ్డి , పురిపాటి రాజిరెడ్డి, బాలముకుందంల నక్కల రవీందర్ రెడ్డి, బాపూరెడ్డి, మల్లేష్, ధనేశ్వర్ రావు, గిద్దె రాజు, శంకర్, ,తిరుపతి, రాజేష్, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రజావాణికీ సార్ధకత

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వెంకటాచారి

**వికారాబాద్, అక్షిత బ్యూరో:** కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకటాచారి, ఇంచార్జి డీఆర్ఓ రాజేశ్వర్, జడ్పీ సీఈవో సుధీర్ జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కె.వెంకటాచారి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జవాబుదారీ తనంతో అధికారులు పనిచేయాలనే ఉద్దేశ్యంతో డివిజన్ స్థాయిలో ప్రజావాణిని నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో తాండూర్, వికారా



బాద్లలో నిర్వహించే ప్రజావాణిలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై ప్రతివారం సమీక్ష చేపడతామని ఆయన తెలిపారు.





ప్రతి శాఖకు వచ్చిన అర్జీలను పరిష్కరించాలని తెలిపారు. పరిష్క రించని పక్షంలో దానికి గల ఖచ్చితమైన కారణాలను తెలియ జేయాలని ఆయన అధికారులకు సూచించారు. సమస్యల పరిష్కారం పట్ల అధికారులు పారదర్శకంగా పని చేయాలన్నారు. రెవెన్యూకు సంబ దించిన సమస్యలను పరిష్కరించేందుకు మండల తహసీల దార్లు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.

భూమి సర్వేకు వచ్చిన దరఖాస్తులపై సత్వరమే స్పందించి పరిష్కార దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల సమస్యలకు సంబంధించి లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని సంబంధిత అధికారికి సూచించారు.

ప్రజావాణిలో 120దరఖాస్తులు రాగా రెవెన్యూ, ఇందిరమ్మ ఇళు ్ల, పెన్షన్లపై అధికంగా ఫిర్యాదులు అందాయి.ప్రజావాణిలో డీఆర్డీఏ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డీఎస్సీడిఓ జైపాల్ రెడ్డి, డిబిసిడిఓ మాధవ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలు

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి నియోజకవర్గంలోని చారకొండ మండలం జూపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రైతు వేదిక వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చారు. అనంతరం వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేదికలో కూడా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.తరువాత వెల్దండ గేటు వద్ద వే బ్రిడ్జ్ మిషన్ను ప్రారంభించి, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో జరుగుతున్న రైతు వారోత్సవాల సందర్భంగా సాయిల్ సంరక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించాలనే లక్ష్యంతో రైతులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో చారకొండ, వెల్దండ మండలాల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.





# ఘనంగా జన నేత బిఎల్ఆర్ జన్మదిన వేడుకలు

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:**

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి,గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు చేతుల మీదుగా కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న అటువంటి ప్రియతమ నేత ప్రజా బంధువు మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ప్రజల ఆశీర్వాదాలు,తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని అన్నారు. ఎప్పుడూ ప్రజల పక్షాన నిలిచే నాయకుడు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. నియోజక వర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు.కేవలం వేడుకలకే పరిమితం కాకుండా,పారిశుధ్య కార్మికులకు కూరగాయలు పంపిణీ చేయడం ద్వారా సామాజిక బాధ్యతను చాటుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల



కాంగ్రెస్ నాయకులు బండి నరసింహారావు, పెద్దింటి రామ్మూర్తి,వార్డ్ నెంబర్ వీరబోయిన వెంకటేశ్వర్లు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వీరాంజనేయులు,అన్యబోయిన మల్లికార్జున్, కోరబోయిన రామయ్య, దుండిగళ్ళ నాగరాజు, సాయం సైదయ్య,గంధ శ్రీధర్,పేర్ల రామంజి, గంగుల రామకోటి,పోషమల్ల నరేష్,జానీ పాషా,కొత్ర జయానందరావు, నరేష్,హనుమంతు,సతీష్, వినయ్,కృష్ణ, నాగి, శివ, మహేష్ బిఎల్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం

## ఇందిరమ్మ నూతన గృహప్రవేశ ప్రారంభోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:**

కొల్లాపూర్ నియోజక వర్గం చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో సోమవారం ఇందిరమ్మ నూతన గృహప్రవేశ ప్రారంభోత్సవ వేడుకలలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు ను బ్యాండ్ భజంత్రీలతో పెద్ద ఎత్తున స్వాగతం పలికిన



గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు మాజీ ప్రజాప్రతినిధులు కొప్పునూరు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మంగళహారతులు పట్టి మంత్రి ని ఆహ్వానించినారు. మంత్రి జూపల్లి కృష్ణారావు నూతన గృహప్రవేశాలు 1 బడికెల జయమ్మ, 2 సాజిదా మక్బులు, 3 ఆసియా రఫీ ల మూడు ఇందిరమ్మ ఇండ్ల దగ్గర కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ అనవసరంగా ఎక్కువ ఖర్చు చేసి ఇల్లు కట్టుకొని అప్పుల పాలు కావద్దని ఉన్నదాంట్లోనే సర్దుకుని కట్టుకోవాలని సూచించారు. లబ్ధిదారులు మాట్లాడుతూ మేము జీవితంలో ఇండ్లు కట్టుకుంటామా అనే ఊహించలేకపోయామని కాంగ్రెస్ ప్రభుత్వంలో మాకు ఇండ్లు ఇచ్చి ఆదుకొని స్వయంగా మంత్రి అయినా మీరే గృహ ప్రారంభోత్సవానికి మా ఇంటికి వచ్చి మాకు అండగా ఉన్నందుకు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. పేదల బతుకులు మారాలంటే మంత్రి జూపల్లి కృష్ణారావు





ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని నిరూపించాం అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటూ పోవడమే మా లక్ష్యం అంటూ గ్రామంలోని ఇండ్లు లేని వారందరికీ విడతల వారిగా ఇండ్లు వస్తాయని ఎవరు అధైర్య పడొద్దని అన్నారు. గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, మాజీ సర్పంచ్ జంగ బీచుపల్లి యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పెబ్బేటీ రామచంద్రారెడ్డి కృష్ణప్రసాద్ యాదవ్ అగ్గన్న శ్రీలత రెడ్డి చంద్రశేఖర్ యాదవ్ పెబ్బేటీ తేజా రెడ్డి బాగ్గారి నరసింహ రెడ్డి జ్యోతిగౌడ్ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసిన మేయర్

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నగర వ్యాప్తంగా 50 కోట్ల నిధులతో త్వరలోనే పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. నగర పాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా సోమవారం 40 వ డివిజన్ లో మేయర్ కొలగాని శ్రీనివాస్ పర్యటించారు. తిరుమల నగర్‌లో స్థానిక కార్పోరేటర్ నలువాల పుష్పలత రవీంధర్‌తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 10 లక్షలతో నిధులతో సీసీ రోడ్డు, అభివృద్ధి పనులకు భూమీ పూజ చేశారు. అనంతరం కాలనీలో పలు డ్రైనేజీ సమస్యలు, రోడ్డు సమస్యలను స్థానిక ప్రజలు మేయర్ దృష్టికి తేవడంతో వాటిని క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి స్థానిక ప్రజలకు హామీ ఇచ్చి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్



మాట్లాడుతూ నగర ప్రజలు మా దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, దశలవారీగా అభివృద్ధి పనులు చేస్తామన్నారు. త్వరలోనే కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలోని అన్ని డివిజన్లలో 50 కోట్ల రూపాయల నిధులతో పెద్ద ఎత్తన అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులతో పాలకవర్గ సభ్యుల సహకారంతో కరీంనగర్ నగరాన్ని సుంధరంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా విలీన గ్రామాల డివిజన్లు శివారు ప్రాంతాల డివిజన్ల పై ప్రత్యేక దృష్టి సారించామని, వాటిని నగరంతో సమానంగా అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, డివిజన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రామప్రభు ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు..

**మియాపూర్, అక్షిత ప్రతినిధి:**

అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ లో రెండు ప్రదేశాలలో గురునాదం చెరువు వద్ద అంగారా రెస్టారెంట్ ఎదురుగా చలివేంద్రాల కార్యక్రమం ఘనంగా ప్రారంభించబడింది. ఈ సందర్భంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు శీతల పానీయాలు మజ్జిగ, రాగి జావ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని




శాలువాతో సత్కరించి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు దాహార్తిని తీర్చి వారికి ఉపశమనం కలిగించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం, గంగాధర్, రఘునందన్ రెడ్డి, వినోద్, సుధీర్ కుమార్, మోహన్, ఉదయ్,బాబ్జీ, గిరి, వెంకటేశ్వర్లు, దయాకర్, సోమేశ్వర్, సాంబయ్య, రాజు ,రవి,సుప్రజ,లక్ష్మయ్య, శ్రీరాములు, కాంతయ్య, కృష్ణమూర్తి, ఖాజా తదితరులు కాలనీ వాసులు, కుటుంబ సభ్యులు, ఏ ఆర్ పి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



## ఆచార్య జయ శంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ బోయిన వేణు

**ఖమ్మం, అక్షిత బ్యూరో:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రధాన ఉపాధ్యాయుడు ఉపాధ్యాయుల బృందం వారు నిర్వహించిన జయ శంకర్ బడిబాట కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బోయిన వేణు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల కంటే ధీటుగా నాణ్యమైన విద్య భోధన ఉంటుశీదన్నారు. మొన్న విడుదల అయిన ఫలితాలే దానికి నిదర్శనం అన్నారు. తల్లి తండ్రులు అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలన్నారు.

## రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**దేవరకద్ర,అక్షిత న్యూస్:** చిన్నచింతకుంట మండలం వడ్డేమాన్ గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ...రసాయనాల ఎరువుల వాడకం తగ్గించడం, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, మరియు అధిక దిగుబడినిచ్చే రకాలపై అవగాహన పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు, రైతుల ప్రయోజనార్థం చేపట్టిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత

### - మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్.

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** ప్రజావాణికి వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యతగా పరిష్కరిస్తున్నామని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలో గల కళాభారతిలో సోమవారం రోజు ప్రజావాణికి కార్యక్రమం జరిగింది. కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్



పలు విభాల అధికారులు ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ప్రజా వాణీ మొత్తం 20 దరఖాస్తులు రాగా ఇందులో ఇంజనీరింగ్ 9, టౌన్ ప్లానింగ్ 6, రెవెన్యూ 2, సానిటేషన్ 1, ఇందిరమ్మ 2 చొప్పున దరఖాస్తులు రావడం జరిగింది. దరఖాస్తుల పరిష్కారం సంబంధించి సెక్షన్ల వారిగా దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు.

అక్షిత

మంగళవారం । 05 । మే । 2026

# వృద్ధాశ్రమంలో పెళ్లిరోజు వేడుకలు

### వృద్ధులకు పళ్ళు, భోజనాలు పంపిణీ చేసిన మురళి.. సునీత

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఓ యువ జంట తమ పెండ్లి వేడుకలుపదిమంది నిరు పేదలకి ఉపయోగపడేలా, వేంసూర్‌లో గలవృద్ధులు అనాథ శరణాలయంలో సత్తుపల్లి పట్టణానికి చెందిన నడ్డి మురళి,సునీత తమ పెండ్లి రోజు వేడుకలు సోమవారం వారి మధ్య ఏర్పాటు చేసుకున్నారు. వృద్ధుల మధ్య కేక్ కటింగ్ చేసి,బోజనాలు,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పెండ్లి రోజు వేడుకలు వృద్ధుల మధ్య జరుపుకోవటం, వారికి మంచి ఆహారం అందించటం,చాలా ఆనందంగా ఉందని అన్నారు. మా పెళ్లి రోజు పట్ల కొంత మంది వృద్ధులు పుష్టికరమైన ఆహారం తినటం ఎంతో ఆనందంగా ఉందని, ప్రతి పెళ్లి రోజుకి ఏదో ఒక సేవా కార్యక్రమం ద్వారా మా ఆనందాన్ని ఈవిధంగాపదిమందికి పంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి సిస్టర్స్ జులిత, తేజ, కుమారి, పాపమ్మ, సుజాత, వెంకటేశ్వరి,రోహన్, నాగేశ్వరరావు, శ్రీనివాస్,అక్షయ,వృద్ధులు పాల్గొన్నారు.





# కొత్తకోటలో బీజేపీ సంబురాలు

### పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ జన్మదినం సందర్బంగా కేక్ కటింగ్

**వనపర్తి అక్షిత ప్రతినిధి:**

భారతదేశంలో 5 రాష్టాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 3 రాష్టాల్లో బీజేపీ గెలుపొందడం పట్ల కొత్తకోట మున్సిపాలిటీలో బీజేపీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. దేశంలో పశ్చిమ బెంగాల్, అస్సోం,



పుదుచ్చేరి రాష్టంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ బానసంచాలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు.

### పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ జన్మదిన వేడుకలు

మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ జన్మదినం సందర్భంగా కొత్తకోటలో బీజేపీ నాయకులు చౌరస్తాలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భరత్ భూషణ్, దాబ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నారాయణమ్మ, మహేష్, రాజారామ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి తడిచిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### -అన్నదాతలు ఎవరు అధైర్య పడవద్దు

### -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వందే అని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు అన్నారు.ఈసారి పంట దిగుబడి అధికంగా రావడంతో కొనుగోలు కొంత ఆలస్యమైందని ఆయన తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు తీసుకొచ్చిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో నగదు సైతం జమ చేస్తుందని ఆయన చెప్పారు.రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిన్న వర్షానికి తడిచిన ధాన్యం మొక్కజొన్నలను కూడా కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వందే అని ఆయన పేర్కొన్నారు.అన్ని విధాలుగా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు.





# కాగజ్‌నగర్‌లో బీజేపి విజయోత్సవ ర్యాలీ

**కాగజ్‌నగర్, అక్షిత న్యూస్:** అస్సాం, పుదుచ్చేరి, వెస్ట్ బెంగాల్‌లో బీజేపి విజయభేరి మ్రోగుతున్న వేళ కాగజ్‌నగర్ పట్టణంలో హనుమాన్ ఆలయం నుండి రాజీవ్ చౌక్, మెయిన్ మార్కెట్ మీదుగా బీజేపి ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

ర్యాలీ సందర్భంగా టపాసులు పేల్చి, స్వీట్స్ పంచిపెట్టారు. అనంతరం బీజేపి నాయకులు సింధం శ్రీనివాస్, శివ గౌడ్ మాట్లాడుతూ-గత పదిహేను సంవత్సరాల “రాక్షస పాలన” నుండి వెస్ట్ బెంగాల్ ప్రజలు విముక్తి పొందారని, రానున్న కాలంలో తెలంగాణలో కూడా బీజేపి జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు.


ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సిందం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, అరుణ్ లోయా, గజ్జెల లక్ష్మణ్, హిందూ జాగరణ్ మంచ్ అధ్యక్షులు శివ గౌడ్, అనిల్, టెకమ్, హరిష్, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర విగ్రహాల ప్రతిష్ట ప్రారంభం

### ప్రత్యేక పూజ కార్యక్రమం పాల్గొన్న సినీనటి రోజా

**అక్షిత న్యూస్ మునగాల:**

మండల పరిధిలో తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మహా గణపతి సుబ్రహ్మణ్య సహిత రామలింగేశ్వర నందీశ్వర కీర్తిద్వజ ద్వారా పాలక శిఖర నవగ్రహాముల జంటనాగేంద్రడి స్థిర ప్రతిష్ట మహోత్సవం సోమవారం అంగరంగ



వైభవంగా ప్రారంభమైందిఈనెల 6వ తేదీన విగ్రహాల ప్రతిష్టకు ముహూర్తాన్ని ఖరారు చేశారు. సోమవారం 4వ తారీఖు నుండి మూడు రోజుల పాటు గ్రామంలో యాగశాలలో వేదపండితులు,అర్చకులు నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రిసినీ నటి రోజా పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూగ్రామంలో ప్రజలందరూ



విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తి శ్రద్ధలతో పాల్గొని ఆ భగవంతుడు కృపకు పాత్రులు కాగలరని కోరారు

విగ్రహాల ప్రతిష్ట నేపథ్యంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆడపడుచులు, బంధువులు, కుటుంబసభ్యులువిగ్రహా ప్రతిష్ట కార్యక్రమం నేపథ్యంలో తిమ్మారెడ్డి గూడెం పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ విగ్రహ ప్రతిష్టకు గ్రామ పురోహితులు వేదం రంగయ్య శాస్త్రీ, పర్యవేక్షణలో కితావారిగూడెం వాస్తవ్యులు రాయప్రోలు శ్రీ రామయ్య బ్రదర్స్, కోదాడ వాస్తవ్యులు రాళ్ళబండి రాజశేఖర్ బృందంచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గ్రామ ప్రజలు మహిళలు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

### - కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 99 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజన్లో పరిధిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది.కరీంనగర్ రెవెన్యూ డివిజన్ కు 75 దరఖాస్తులు, హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ కు 14 దరఖాస్తులు వచ్చాయి.కలెక్టర్, రెవిన్యూ డివిజన్లలో వచ్చిన మొత్తం దరఖాస్తులు 188. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని



తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్, జెడ్పి సీఈవో శ్రీనివాస్, ఏవో సుధాకర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రత వారోత్సవాలు ఘనంగా నిర్వహణ

### విద్యుత్ భద్రత మీ చేతుల్లోనే

### - జాగ్రత్తే ప్రాణ రక్షణ: ఎస్ఈ వెల్లడి



**జగిత్యాల, అక్షితబ్యూరో:** గృహ వినియోగదారులు ముఖ్యంగా రైతులు తమ దైనందిన జీవితంలో విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని జగిత్యాల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం స్పష్టం చేశారు. జీరో ప్రమాదాలు లక్ష్యంగా పెట్టుకుని మే1 నుండి 7 వరకు సర్కిల్ వ్యాప్తంగా విద్యుత్ భద్రత వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సర్కిల్ పరిధిలో అధికారులు, సిబ్బంది వాల్ పోస్టర్స్ , కరపత్రాలు పంపిణీ చేస్తూ గ్రామాలు, కాలనీలు, వ్యవసాయ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఈ పిలుపునిచ్చారు.

ప్రతి వినియోగదారు తప్పక పాటించాల్సిన భద్రతా సూచనలు ఈ క్రింది విధంగా వివరించారు .

- వర్షాలు కురుస్తున్నప్పుడు తడిసిన విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లు, సపోర్టు వైర్లు, స్విచ్ బోర్డులు, పరికరాలను తాకరాదు.
- తెగిపోయిన, వేలాడుతున్న లేదా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లో తాకవద్దు. వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వండి.
- బట్టలు ఆరవేసే జి.ఐ. దండెలపై విద్యుత్ వైర్లు దాటితే షాక్ ప్రమాదం ఉంటుంది. కాబట్టి ప్లాస్టిక్ దండెలను మాత్రమే ఉపయోగించండి.
- ఇంటి ముందు ఉన్న రేకులు, మెటల్ షీట్లు, గేట్లు మొదలైన వాటికి విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉన్నందున వైర్లు వాటిని తాకకుండా జాగ్రత్త వహించాలి.

**రైతు సోదరులకు జాగ్రతలు:**

- వ్యవసాయ మోటార్లు, ఫుట్ వాల్వులు, పైపులు తడిగా ఉన్నప్పుడు తాకరాదు.
- పంపుసెట్లు, స్టార్టర్లు తప్పనిసరిగా సరియైన ఎర్తింగ్‌తో ఉండాలి.
- ఎర్తింగ్ లేని మోటార్లు, జి.ఐ పైపులు, ఫుట్ వాల్వులు అత్యంత ప్రమాదకరం.
- విద్యుత్ పనులను స్వయంగా చేయకుండా అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ ద్వారా మాత్రమే చేయించాలి.
- వ్యవసాయ మోటార్లకు జాయింట్లు లేని నాణ్యమైన సర్వీస్ వైర్లు మాత్రమే వినియోగించాలి.
- ఇంటి వైరింగ్‌కు సరైన ఎర్తింగ్ తప్పనిసరి.
- ఐఎస్ఐ మార్క్ గల నాణ్యమైన ప్లగ్గులు, స్విచ్ లు, ఛార్జర్లు మాత్రమే ఉపయోగించాలి.
- సెల్‌ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో మాట్లాడకండి – ముందుగా ఛార్జింగ్ ఆఫ్ చేయండి.
- పశువులను మేతకు తీసుకువెళుతున్నప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల దగ్గరకు వెళ్లనీయకండి.
- కాపరులు అప్రమత్తంగా ఉండి ప్రమాదాలను నివారించాలి.

ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫ్యూజులు మార్చడం, రిపేర్లు ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు

- ఏబి స్విచ్‌లు ఆపరేట్ చేయడం నిషేధం
- కాలిన తీగలను స్వయంగా సరి చేయకూడదు
- ఎవరికైనా కరెంట్ షాక్ తగిలితే వెంటనే చేతులతో తాకవద్దు
- కర్ర లేదా ప్లాస్టిక్ వంటి విద్యుత్ ప్రసారం కాని వస్తువుతో వేరు చేయాలని చెప్పారు .
- ఇనుప కూలర్లు ఆన్‌లో ఉండగానే నీళ్లు పోయకూడదు, ప్లాస్టిక్ కూలర్లు వాడటం ఉత్తమం అన్నారు .

తీగల క్రింద, టెంట్‌లు, జెండా గద్దెలు కట్టరాదు, లైన్ల మధ్యలో నుంచి ఇనుప నిచ్చెనలు తీసుకు వెళ్ళేటపుడు జాగ్రత్త వహించాలన్నారు. దేవుళ్ళ విగ్రహాలు తీసుకువెళ్ళేటప్పుడు లైన్‌లకు తాకనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు .

కరెంట్ వైర్లతో చేపలు పట్టరాదు, పంట పొలాల ను అడవి పందుల భారీ నుండి రక్షించడానికి కరెంట్ ఫెన్సింగ్ పెట్టరాదు చట్ట రీత్యా నేరం అన్నారు

నాసిరకం వైరింగ్, నాణ్యత లేని పరికరాలు, ఎర్తింగ్ లేకపోవడం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్ఈ తెలిపారు. అందువల్ల ప్రతి వినియోగదారు తప్పని సరిగా భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ఐఎస్ఐ మార్క్ గల పరికరాలను ఉపయోగించాలని కోరారు.

ప్రతి ఒక్కరూ ఈ భద్రతా సూచనలు పాటించాలని, విద్యుత్ అధికారుల సేవలు పొందాలని కోరారు. ఎటువంటి విద్యుత్ సమస్యల కైనా 1912 టోల్ ఫ్రీ నంబర్‌లో సంప్రదించాలని చెప్పారు.

# ఖరీఫ్ సీజన్ సిఎంఆర్ బియ్యం నిర్ణీత గడువులోగా అందించాలి

### - జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** 2025 ఖరీఫ్ సీజన్ సి ఎం ఆర్ బియ్యంను నిర్ణీత గడువులోగా అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో



జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి 2025 ఖరీఫ్ సి ఎం ఆర్ బియ్యం, వరి ధాన్యం దిగుమతి పై రైస్ మిల్లర్ల యాజమాన్యంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన బియ్యాన్ని రైస్ మిల్లర్లు నిర్ణీత గడువులోగా ప్రభుత్వానికి అందించాలని తెలిపారు.



2025-26 యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేపట్టడం జరిగిందని, అర్హత గల బాయిల్డ్ రైస్ మిల్లర్లు, రా రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని, ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హమాలీల కొరత లేకుండా సర్దుబాటు చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రజిత, అధికారులు, రైస్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి అందిస్తాం..

### - కౌన్సిలర్ ఎండి షరీఫా బేగం కాజా

**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల మున్సిపల్ పట్టణంలో 12వ వార్డు కు చెందిన మాచర్ల లలిత, మాచర్ల లక్ష్మీ, బరుగొని కవితలకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయినందున, సోమవారం 12వ వార్డు కౌన్సిలర్ ఎండి షరీఫా బేగం కాజా నూతన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోయడం జరిగినది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ రాబోయే



నెలలో కూడా అర్హులైన ప్రతి బీద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగారావు, కౌన్సిలర్సు వెలుగల దుర్గయ్య, పోతుగంటి ప్రసాద్, కొమ్ము రాజేశ్వరి, ఒగ్గు వెంకటమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుగల మల్లేశం, పచ్చిమడ్ల వెంకటయ్య, మాచర్ల అంజయ్య, తుమ్మలపల్లి సంతోష్, శనిగారి బిక్షపతి, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ అనిల్, ఎండి జాను, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మౌలిక సదుపాయాలు కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వెంకటా చారి

**వికారాబాద్, అక్షిత బ్యూరో:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, అకాల వర్షాల వల్ల వరి ధాన్యం తడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లాల ఇన్చార్జి మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ఆన్లైన్ ద్వారా తమ సూచనలను, అభిప్రాయాలను వెల్లడించారువీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వెంకటాచారి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... జిల్లాలోని 129 వరి కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలను సమకూర్చుకొని రైతులకు





అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారుల సూచించారు.

మార్కెటింగ్ అధికారులు వరి కొనుగోలు కేంద్రాలకు గోనె సంచులను సరఫరా చేయాలని సంబంధిత అధికారికి ఆదేశించారు.

ప్రతి కొనుగోలు కేంద్రంలో తూనిక, తేమ, వరిని ఆరబెట్టే యంత్రాలతో పాటు తాడిపత్రీలను సమకూర్చుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిచిపోకుండా ముందస్తుగానే తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారకలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మురళీకృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిసిఓ నాగార్జున, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ వెంకట్ రెడ్డి, అదనపు డిఆర్డిఓ నర్సింలు తదితరులుపాల్గొన్నారు.